**తేదీ:** 11/12/2017

**ది APమహాజన్స్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., హైదరాబాద్, తెలంగాణపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జరిమానా విధించినది**

భారతీయ రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47 (A)(1)(b) (సెక్షన్ 46(4) తో కలిపి), క్రింద తమకు దఖలుపరచబడిన అధికారాలతో, ది AP మహాజన్స్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., హైదరాబాద్, తెలంగాణపై ₹ 0. 50 లక్షలు (కేవలం ఏభైవేల రూపాయిలు) నగదు జరిమానా విధించినది. ఎక్స్పోజర్ నిబంధనలు, చట్టపరమైన / ఇతర పరిమితులపై, రిజర్వ్ బ్యాంక్ నిర్దేశాలు మరియు మార్గదర్శకాలు, ఉల్లంఘించిన కారణంగా, ఈ జరిమానా విధించబడింది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన షో కాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వకంగా జవాబు ఇచ్చినది. ఈ విషయంలో నిజానిజాలు మరియు బ్యాంక్ సమర్పించిన జవాబు, మౌఖిక వినతులు పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/1592**